క్లుప్తంగా

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే



మంత్రి కోమటిరెడ్డితో ఎమ్మెల్యే బాలునాయక్, తదితరులు

దేవరకొండ : దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి పనులపై వారు చర్చించారు. నియోజకవర్గ పరిధిలో బీటీ రోడ్లు, అంతర్గత రోడ్లకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఎమ్మెల్యే బాలునాయక్ మంత్రిని కోరారు. ఎమ్మెల్యే వెంట నాయకులు మారుపాకల సురేష్‌గౌడ్, శ్రీకాంత్‌యాదవ్, తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని వినతి



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ కోరారు. ఈమేరకు మంగళవారం దామరచర్ల మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్నారు. కార్యక్రమంలో పాపానాయక్, దయానంద్, ఖాజా మోహిద్దీన్, వెంకటయ్య, దుర్గయ్య, శ్రీను, మట్టయ్య, శ్రీహరి, శాంతమ్మ, కరీంమున్నీసా, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర తహసీల్దార్‌గా శాంతిలాల్



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

పెద్దవూర : పెద్దవూర మండల తహసీల్దార్‌గా బి.శాంతిలాల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో అనుముల మండల తహసీల్దార్‌గా పనిచేసిన ఈయన డిప్యూటేషన్‌పై ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇంతకాలం ఇక్కడ పూర్తి అదనపు బాధ్యతలతో తహసీల్దార్‌గా పనిచేసిన వై.రఘు అనుముల మండలానికి నాయబ్ తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ పెద్దవూర మండల శాఖ ఆధ్వర్యంలో నూతన తహసీల్దార్ శాంతిలాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఇరుమాది పాపిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వడ్లపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు దండ వీరారెడ్డి, మెసెంజర్ బొడ్డు రమేష్ పాల్గొన్నారు.

జీపీ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

పెద్దవూర : పెద్దవూర మండల గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్‌కే బషీర్ అధ్యక్షతన నిర్వహించిన మండల మహాసభలో ఈ ఎన్నికలు జరిగాయి. గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా కె.మంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఊరె ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా ఊరె వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా ఆర్. శ్రీనివాస్‌నాయక్, ఎన్. సైదులు ఎన్నికయ్యారు. అలాగే సమాచార సహాయకుడిగా ఆర్. కృష్ణ, కార్యనిర్వాహకుడిగా కె.నాగరాజు, సభ్యులుగా పిట్టల అంజయ్య, నాగరాజు, మల్లయ్య, రాజు ఎన్నికయ్యారు.

పుస్తకాల పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

తిప్పర్తి : మండల కేంద్రంలోని బాలురు, బాలికల ఉన్నత పాఠశాలల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు మంగళవారం పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్‌ఎంఎంఎస్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి, కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషిచేయాలి



నాగార్జునసాగర్ : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అభిమానులు



డిండి : నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయికులు

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో బంగారుగడ్డలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ చేసిన సేవలు తరతరాలకు ఆదర్శమని అన్నారు. గొప్ప నాయకుడిని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి, తెలుగు ప్రజలకు తీరని లోటన్నారు. ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లిలో..

పెద్దఅడిశర్లపల్లి : పీఏపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య మాట్లాడారు. వైఎస్ రాజశేఖర రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్‌రెడ్డి, గోర్ల శ్రీను, రమేష్‌నాయక్, శంకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

డిండి : దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు.

వైఎస్సార్ ఆశయసాధనకు కృషిచేయాలి

దేవరకొండ : దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ దేవరకొండ పట్టణ అధ్యక్షుడు ఎండీ యూనుస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో ఉన్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నివాసం వద్ద వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్సార్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాంసింగ్, నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, కొర్ర రవీందర్‌నాయక్, రాజు, సైదులు, ఉమేర్, అశోక్‌గౌడ్, వెంకటయ్య, హరి, లక్పతినాయక్, తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వైఎస్సార్‌కు ఘన నివాళి

నాగార్జునసాగర్ : ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని మంగళవారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఆయన అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము పుల్లారావు, ఎర్రబోయిన సురేష్, విజయ్, బద్రి, రమావత్ బాలాజీనాయక్, పిల్లిపాక రమణ, శివనాయక్, రాజు, కార్తీక్, రాయపూడి విజయ్, సత్యాల వెంకటేష్, కారంపూడి శివ పాల్గొన్నారు.



దేవరకొండ : వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంలో..

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

మిర్యాలగూడ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్–17 బాలుర విభాగంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఈఓ బహుమతులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ధర్మానాయక్, ఉపాధ్యాయులు కొర్ర కృష్ణ కాంత్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, శోభారాణి, వెంకటరత్నం, షాహీద్, జోజి, అంజి, అనిల్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ బాలునాయక్

మున్నూరుకాపులు ఐక్యంగా ఉద్యమించాలి



మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న కంచి సత్యనారాయణ

మిర్యాలగూడ టౌన్ : మున్నూరు కాపులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు వెంకట నర్సయ్య అన్నారు. మంగళవారం మిర్యాలగూడలో మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. మున్నూరు కాపులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిపోయారని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పందిరి వేణు, గోపగాని విజయభాస్కర్, ముత్యాల లక్ష్మీనారాయణ, ఉప్పుల సత్యనారాయణ, కంచి రమేష్, కె. సత్యప్రసాద్ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం


మాడుగులపల్లి : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. ఈమేరకు మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు ధర్నా చేపట్టి అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేందం ఏర్పడి సుమారు 8 సంవత్సరాలు అవుతున్నా మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించకపోవడంతో ప్రజలు, అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని, కోతులు, కుక్కల బెడద లేకుండా చూడాలని కోరారు. మండల రైతులకు ఎస్ఎల్‌బీసీ డి–40 ద్వారా, మూసీ కుడి కాల్వ ద్వారా సాగునీటిని అందించే అవకాశం ఉన్నా చివరి ఆయకట్టు రైతులకు నీరందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వెంటనే చివరి భూములకు సైతం సాగునీటిని అందించి రైతులను ఆదుకోవాలన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు అందించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, పుల్లెంల శ్రీకర్, తంగెళ్ల నాగమణి, కృష్ణయ్య, కన్నయ్య, వెంకటచారారి, నాగయ్య, మమత, వెంకటయ్య, మల్లారెడ్డి, నారాయణరెడ్డి, ఎల్లయ్య, మాధవ్, నాగయ్య పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

వేములపల్లి : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కోపాకుల నాగరాజు అనారోగ్యంతో మృతిచెందాడు. అతని స్నేహితులు మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.18వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఉగ్గె శివ, యాసిన్, వెంకన్న, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.



నాగరాజు కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

కరపత్రం ఆవిష్కరణ

నల్లగొండ టౌన్: నల్లగొండ పట్టణంలో ఈ నెల 20న నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరుతు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండలోని సంఘం కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, సలివోజు సైదాచారి, అవుట రవీందర్, దేవరపల్లి వెంకట్ రెడ్డి, నోముల యాదయ్య, సాగర్ల మల్లయ్య, పాక లింగయ్య, భీమనపల్లి శంకర్, కొండేటి అంజయ్య, మన్నె శంకర్, బత్తుల యాదయ్య పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

పెద్దవూర : ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల అవార్డీ టీచర్స్ అసోసియేషన్ (ఏటీఏ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్రామ్, నన్నూరి వెంకట్‌రెడ్డి మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 5న సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మండల, జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహణకు ప్రతి మండలానికి రూ. 5 వేలు, జిల్లాకు రూ. 15 వేల చొప్పున నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, పాఠశాల విద్యా సంచాలకుడు డాక్టర్ నవీన్ నికోలస్‌కు ధన్యవాదాలు తెలిపారు. చిత్తశుద్ధి, అంకిత భావం, మానవతా విలువలతో నాణ్యమైన విద్యను అందిస్తూ సమాజానికి చక్కని మార్గం చూపుతున్న ఉపాధ్యాయులను ఎంపిక చేసి, అవార్డులు ప్రదానం చేయడం హర్షణీయమని పేర్కొన్నారు.

ఉత్తమ మోటివేషన్ స్పీకర్, ట్రైనర్‌గా కుమారస్వామి



సర్టిఫికెట్ అందుకుంటున్న కుమారస్వామి

అడ్డగూడూరు : మండల పరిధిలోని డి.రేపాక గ్రామానికి చెందిన చిప్పలపల్లి కుమారస్వామి ఉత్తమ మోటివేషన్ స్పీకర్, ట్రైనర్‌గా ఎంపికైనట్లు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. 50రోజుల పాటు ఆన్‌లైన్‌లో ఉత్తమ మోటివేషన్ స్పీకర్, ట్రైనింగ్ తీసుకొని హైదరాబాద్‌లో ప్రముఖ మోటివేషన్ స్పీకర్ గంప నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన (నైపుణ్య అభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ఇంకాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్స్, మెంటర్స్ పర్యవేక్షణలో) నిర్వహించిన పలు స్పీచ్‌లు, యాక్టివిటీస్, ఆసైన్మెంట్లలో పాల్గొని ఉత్తమ స్పీచ్ ఇచ్చారు. దీంతో సోమవారం గంప నాగేశ్వర్ రావు, హైదరాబాద్ లయన్స్ క్లబ్ చైర్మన్ మనోహర్‌రెడ్డి ఉత్తమ మోటివేషన్ స్పీకర్, ట్రైనర్ సర్టిఫికెట్ అందజేసినట్లు తెలిపారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక



రుష్మిత

నల్లగొండ: నల్లగొండ ఎస్సీడీడీ బాలికల బీ హాస్టల్ విద్యార్థిని మీసాల రుష్మిత జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. నల్లగొండ మాల్‌బౌలి బాలికల హైస్కూల్లో రుష్మిత పదో తరగతి చదువుతోంది. మంగళవారం నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన అండర్–17 బాలికల పోటీల్లో పాల్గొన్న ఆమె ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు హాస్టల్ వార్డెన్ దూసరి భారతమ్మ, మాల్‌బౌలి పాఠశాల ప్రిన్సిపాల్ లలిత దేవి తెలిపారు. ఈ సందర్భంగా రుష్మితను ఎస్సీడీడీ డిప్యూటీ డైరెక్టర్ శశికళ అభినందించారు.

పట్టణాభివృద్ధికి సహకరించాలి

మిర్యాలగూడ టౌన్ : పట్టణాభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ అన్నారు. వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలో పారిశుద్ధ్య సిబ్బంది చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వాకర్లు, పలు వార్డు ప్రజలతో మాట్లాడారు. ఇళ్ల పరిసరాలు, రోడ్లను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రజలు ఆస్తి, నీటి పన్నులు త్వరితగతిన చెల్లించాలని, వాణిజ్య వ్యాపారులు తప్పనిసరిగా లైసెన్స్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, వెంకన్న, నరేందర్, కృష్ణ, మౌలానా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

ఓటరు తుది జాబితా విడుదల

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామ పంచాయతీల తుది ఓటరు, పోలింగ్ కేంద్రాల జాబితాను ఎంపీడీఓ శేషగిరి శర్మ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటరు, పోలింగ్ కేంద్రాల జాబితాను అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జూలకంటి వెంకట్‌రెడ్డి, ఎంపీఓ మాతంగి రమేష్, సుపరింటెండెంట్ కరుణాకర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ జమాల్‌షాష, జూనియర్ అసిస్టెంట్ పోషయ్య, కార్యాలయ సిబ్బంది ఫీరోజ్, మణి, చారి, పృథ్వీ ఉన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీలలోని వార్డుల వారీగా తుది ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితాలను మంగళవారం ఎంపీడీఓ మాతంగి రమేష్ విడుదల చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఓటరు జాబితాలను ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

పెద్దవూర : మండలంలోని 28 గ్రామ పంచాయతీలలో తుది ఓటరు, పోలింగ్ కేంద్రాల జాబితాలను ప్రదర్శించినట్లు ఎంపీడీఓ మానె ఉమాదేవి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని తన కార్యాలయంలో ఈ జాబితాలను ప్రదర్శించిన అనంతరం ఆమె మాట్లాడారు. మండలంలో మొత్తం 28 గ్రామ పంచాయతీలు, 244 వార్డులు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఓటరు జాబితాలో ఏమైనా తప్పులుంటే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి సరిదిద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ హాఫీజ్, పంకజ్‌రెడ్డి, కార్యదర్శులు విజయ్‌కుమార్, రవీందర్‌రెడ్డి, వర్ర నాగిరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, ఎల్లయ్య పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : తుది ఓటరు జాబితాను విడుదల చేస్తున్న ఎంపీడీఓ శేషగిరి శర్మ

రైతులకు తప్పని యూరియా పాట్లు

- నిడమనూరు సహకారం సంఘం సరికొత్త నిబంధన
- ఆధార్, పాస్ పుస్తకం జీరాక్స్‌తోనే యూరియా పంపిణీ

నిడమనూరు : యూరియా సరఫరాలో ప్రవేశపెట్టిన కొత్త నిబంధనలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిడమనూరు ప్రాథమిక సహకార సంఘం యూరియా పంపిణీకి ఆధార్‌తో పాటు, పాస్ పుస్తకం జిరాక్స్ కాపీ తప్పనిసరి అని నిబంధన విధించింది. ఈ కొత్త నిబంధనలు కార్యాలయ గోడలపై కూడా ప్రదర్శించారు. గతంలో ఒక ఆధార్‌కు రెండు బస్తాల యూరియా ఇస్తుండటంతో రైతులు తమ కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి యూరియా కోసం వచ్చేవారు. ఈ రద్దీని తగ్గించేందుకు సహకార సంఘం ఈ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. అయితే భూ వివాదాల నేపథ్యంలో భూ యజమానులు పాస్ పుస్తకం జిరాక్స్ ఇవ్వడానికి ముందుకు రావడం లేదని, దీనివల్ల కౌలు రైతులు యూరియా పొందలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో యూరియా లభించడం లేదని, పూర్తిస్థాయిలో సహకార సంఘాల ద్వారానే విక్రయాలు జరుగుతున్నాయని రైతులు చెబుతున్నారు.

పెద్ద సంఖ్యలో రైతుల రాక..

యూరియా వచ్చినప్పుడు పంపిణీ చేస్తామని వ్యవసాయ అధికారులు, సహకార సంఘం ఉద్యోగులు ప్రకటిస్తుండటంతో మంగళవారం సాయంత్రం వరకు పెద్ద సంఖ్యలో రైతులు సహకార సంఘం ముందు పడిగాపులు కాశారు. మంగళవారం యూరియా రాదని చెప్పినప్పటికీ, ఆదివారం పంపిణీ చేశారు కాబట్టి ఈరోజు కూడా రావచ్చని రైతులు ఆశపడ్డారు. ఇప్పటివరకు నిడమనూరు సహకార సంఘంలో 660 టన్నులు, వెనిగండ్ల సహకార సంఘంలో 260 టన్నులు (13 లారీలు), మొత్తం 920 టన్నుల యూరియా విక్రయాలు జరిగాయి. ఒక రోజు నిడమనూరుకు, మరో రోజు వెనిగండ్లకు యూరియా వస్తుండటంతో ఒత్తిడి పెరుగుతోందని, రెండు సహకార సంఘాలకు ఒకేసారి యూరియా పంపిణీ చేస్తే ఈ సమస్య తగ్గుతుందని రైతులు కోరుతున్నారు.



యూరియా కోసం సహకార సంఘం ఎదుట ఎదురుచూస్తున్న రైతులు

పాల కార్మికులకు వడ్డీలేని రుణాలు అందించాలి

హాలియా : పాల కార్మికులకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా వడ్డీలేని రుణ సదుపాయం కల్పించి, గుర్తింపు కార్డులు అందించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన మిల్క్ సెంటర్, పాలు పట్టే కార్మికుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాల కార్మికులకు లీటర్‌కు ఐదు రూపాయల బోనస్ అందించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా రూ. 20 లక్షలు అందించాలని, గేదెలకు నెలకు క్వింటా ఉచిత దాణా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మానుపాటి విజయ్, కేతావత్ వెంకటేశ్వర్లు, శీలం లింగయ్య, ఎర్రబోయిన వెంకటేశ్వర్లు, ఈశ్వర్, శ్రీనివాస్, మల్లయ్య, యశ్వంత్, సూరిబాబు, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అవుతా సైదులు

శోభాయాత్రకు ఏర్పాట్లు పూర్తి

దేవరకొండ : ఈ నెల 5న దేవరకొండ పట్టణంలో జరగనున్న గణేశ్ శోభాయాత్రకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు దేవరకొండ ఏఎస్పీ మౌనిక తెలిపారు. మంగళవారం గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లపై ఆమెకు వివరించారు. ఈ నేపథ్యంలో ఆమె శోభాయాత్ర సాగే పురవీధులతో పాటు, దేవరకొండ మండలం కొండభీమనపల్లి చెరువును పరిశీలించారు. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. భీమనపల్లి చెరువు వద్ద పారిశుద్ధ్య పనులు, బారికేడ్లు, లైటింగ్, తాగునీరు వంటి వసతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట సీఐ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ ఏఈ రాజు, నక్క వెంకటేష్, నీలా రవి, వస్కుల సుధాకర్, సైదులు ఉన్నారు.



గణేష్ ఉత్సవ సమితి సభ్యులతో మాట్లాడుతున్న ఏఎస్పీ మౌనిక

గణనాథుడికి పూజలు

మిర్యాలగూడ : పట్టణంలోని ఈదులగూడలో శ్రీఆంజనేయ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి మంగళవారం ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని భక్తులకు అన్న వితరణ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు చల్లా వెంకన్న, పుట్టపాక శ్రీను, కాంతారెడ్డి, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఈదులగూడలోని గణేష్ మండపం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్